Title Ref. No. 1368574

NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 09 / సంచిక : 01 / ఆగష్టు - 2021 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

### మీ ప్రోత్సాహంతో 9వ వసంతంలోకి...



అన్ని రకముల వ్యాధులు మరియు శస్త్రచికిత్సల గురించి విలువైన సమాచారాన్ని గత 8 సంవత్సరములుగా... నగర, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందుబాటులో వుంచి పాఠకులను చైతన్యపరుస్తున్న...

వైద్య నారాయణం మాసపత్రిక అందరి పోత్రాహంతో 9వ వసంతంలోకి అడుగు పెడుతున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

**- అసోసియేట్ ఎడిటర్**

### నారాయణ హాస్పిటల్‌లో అందించే...

# ఆరోగ్య సేవలతో ఎనలేని సంతృప్తి సౌకర్యాల కల్పనలో మెరుగైన ప్రగతి.

*నారాయణ హాస్పిటల్ అనగానే అందరికీ శుశ్రూష సేవలందించే గొప్ప హాస్పిటల్ అనే భావనలే అందరికీ స్ఫురిస్తాయి. ప్రతి సామాన్యుడికి కార్పొరేట్ వైద్యం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లింది. దాదాపు రెండు దశాబ్ధాలుగా అదే స్ఫూర్తితో విరామం లేని వైద్య సేవలందిస్తూ .... రోగి వ్యాధిని తగ్గించి, ఆరోగ్యాన్ని పునరుద్ధరించేలా చికిత్సలందిస్తూంది. కాబట్టే నారాయణ హాస్పిటల్ పట్ల ప్రజలలో ప్రాధాన్యం పెరిగింది.*



వైద్య సేవలు తిరిగి పున:ప్రారంభం అయిన నేపథ్యంలో తమ ఆరోగ్యానికి లేదిక చింత అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కోవిడ్ కారణంగా గడచిన 6నెలల కాలం కోవిడ్ బాధితులకు మాత్రమే వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఆ సమయంలో సాధారణ, అత్యవసర సేవలు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఆ సమయంలో దీర్ఘకాల వ్యాధుల చికిత్సలు పొందేవారికి టెలిఫోన్ ద్వారా సూచనలు అందించేవారు. అలాగే వ్యాధుల బారినపడి ప్రత్యక్ష చికిత్సలు అవసరమైన వారు ఒక్కో వ్యాధికి ఒక్కో చోట సంప్రదించాల్సి వచ్చేది. అవసరమైన రక్తపరీక్షలు, స్కానింగ్ వంటి పరీక్షలకు మరోచోటుకు వెళ్లాల్సి రావడంతో రోగితోపాటు బంధువులు కొంత అసౌకర్యానికి గురయ్యేవారు. అదే నారాయణ హాస్పిటల్‌లో అయితే అన్నీ వ్యాధులకు డాక్టర్ కన్సల్టేషన్, అవసరమైన పరీక్షలు, సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులో ఉంటాయి. పైగా రాయితీతో కూడిన వైద్య సేవలు పొందవచ్చు.

## పథకాలతో ఎంతో సాయం

హాస్పిటల్‌లో అమలులో ఉన్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు, శస్త్రచికిత్సలు, ఆరోగ్యమస్తు పథకం ద్వారా రాయితీలతో కూడిన వైద్యం, మాతృసేవాపథకం ద్వారా గర్భం దాల్చినది మొదలు కాన్పుతో సహా బిడ్డకు వైద్యం పూర్తిగా ఉచితం.

## మరింత మెరుగుపడిన సేవలు - సౌకర్యాలు

పేషంట్లకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ... వారిలోని ప్రతికూల భావనలను పోగొట్టి... అందించే వైద్యం... వాడే మందుల పట్ల అవగాహన కల్పించి, రోగి వెంటనే కోలుకునేలా వారిని సంసిద్ధులను చేస్తారు. అలాగే వార్డులు, రూములు మరియు మరుగుదొడ్లను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా శానిటరీ సిబ్బందిపై పూర్తి పర్యవేక్షణ ఉంటుంది.

## పరీక్షలు - సంప్రదింపులు

వైద్య నిపుణుల సూచనల ప్రకారం రోగికి అవసరమైన రక్తపరీక్షలు, స్కానింగ్‌లు, ఎక్స్‌రే తదితర పరీక్షలు జరిపి, రిపోర్టులను డాక్టరు గారికి చేర్చడం, అటెండెంట్‌లకు అప్పటి ఆరోగ్యపరిస్థితి తెలియజేయడం ఇక్కడ ఒక క్రమపద్ధతిలో జరిగిపోతుంటాయి. అలాగే ఓపిలో కేసు రిజిస్టర్ అయిన తరువాత వారు ఇన్‌పేషంట్లు గానీ, అవుట్ పేషంట్లు గానీ, రోజుకు ఒకసారి అటెండెంట్ / రోగి కి ఫోన్ ద్వారా సంప్రదించి వారికి ఏ విభాగములోనైనా ఇబ్బంది ఉందా, నర్సు / సిబ్బంది సరైన సమాధానం ఇస్తున్నారా లేదా, అంటూ ఆరా తీయడం. ఒకవేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే దాన్ని పరిష్కరిస్తూ రోగికి ధైర్యం కల్పించడం. అలాగే ఐ.సి.యు.లో ఒక వినూత్న పద్ధతిని ప్రవేశపెట్టింది. ఐ.సి.యులోని పేషెంట్ పరిస్థితిని జూమ్ పద్ధతిలో సెల్‌ఫోన్ వీడియో ద్వారా వారి అటెండెంట్లకు తెలియజేస్తుంటారు. ఈ ప్రక్రియ ద్వారా ఎక్కడా ఎక్కువ సమయం తీసుకోకుండా వెంటనే సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయడం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

## ప్రజాభిప్రాయం

హాస్పిటల్ పునఃప్రారంభం అయిన తరువాత మరింత మెరుగైన వైద్య సేవలు పొందగలుగుతున్నాము. ఆరోగ్య సమస్య ఏదైనా ఇక్కడ పరిష్కారంతోపాటుగా వైద్య నిపుణులు వ్యాధిపట్ల అవగాహన కల్పించి, దాని నివారణ, భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచిస్తూ రోగికి మనోధైర్యం కల్పిస్తున్నారు. కాబట్టే ప్రత్యామ్నాయ హాస్పిటల్ వైపు మా దృష్టి మరలడం లేదు.

### మాకెంతో ధైర్యం...

నారాయణ హాస్పిటల్ పునఃప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది, ఎందకంటే నారాయణ హాస్పిటల్ కోవిడ్ హాస్పిటల్‌గా ఉన్నప్పుడు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా చాలా ఇబ్బంది పడ్డాం. గత పది సంవత్సరములుగా మా కుటుంబంలో ఎవరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నారాయణ హాస్పిటల్‌కు వచ్చి చికిత్స తీసుకునే వాళ్లం. అలాగే హాస్పిటల్ పున:ప్రారంభం కావడం సంతోషాన్నిస్తే, మునుపటి కంటే వైద్యసేవలు మరింత మెరుగ్గా ఉండడం మరింత ఆనందాన్నిచ్చింది. ఈ సేవలు ఇలాగే కొనసాగాలని మనసారా కోరుకుంటున్నాను.

బండి వేణుగోపాల్
బద్వేల్, కడప జల్లా
7396863282

### వైద్యం - వ్యాధిపై చైతన్యం...

కోవిడ్ కారణంగా నిలిచిపోయిన నారాయణ హాస్పిటల్ సాధారణ వైద్య సేవలు మళ్లీ ఇప్పుడు యధావిధిగా ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉంది. మునుపటి కంటే మెరుగ్గా ఇప్పుడు వైద్య సేవలు అందిస్తున్నారు. హాస్పిటల్‌లోకి అడుగుపెట్టగానే పేషంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పలకరించే విధానం, డాక్టర్లు జబ్బు గురించి వివరించి చెప్పడం, పరీక్షల రిపోర్ట్స్‌ను సమయానికి అందివ్వడం ఇలా ఎక్కడా ఆలస్యం కాకుండా చూస్తున్నారు. సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్న నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా అభినందనలు.

రిషిక్ సాయిరెడ్డి
గుంటూరు
7661046840

### ఆర్థికబరోసా...

మాది కడపజిల్లా మా ప్రాంతం నుంచి రోజూ ఎంతో మంది పేషంట్లు నారాయణ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం వస్తుంటారు. గత సంవత్సరం కరోనా మహమ్మారి కారణంగా నారాయణ హాస్పిటల్ కోవిడ్ హాస్పిటల్‌గా మారడంతో బయట హాస్పిటల్స్‌లో ఖర్చులు భరించలేక మేము చాలా ఇబ్బందులు పడ్డాం. అయితే మళ్లీ నారాయణ హాస్పిటల్ సాధారణ వైద్య సేవలు ప్రారంభం కావడంతో మాకు ఎంతో ఆనందంగా ఉంది. ముఖ్యంగా గతంలో కంటే ఇప్పుడు వైద్య సేవలు మరింత మెరుగ్గా ఉన్నాయి. ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను.

ఎస్. చిన్న ఏడుకొండలు
కైకలూరు, కృష్ణా జిల్లా
9705522842

### బాధ్యతగా వుంటారు...

మాది ప్రకాశం జిల్లా, నారాయణ హాస్పిటల్‌లోని సాధారణ వైద్య సేవలు తిరిగి ప్రారంభం కావడం పట్ల నేను చాలా సంతోషిస్తున్నాను. ఎంతో మంది కరోనా రోగుల ప్రాణాలు కాపాడిన వైద్యులందరికీ నా అభినందనలు, గతంలో నేను చాలా సార్లు నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది అయితే ఈ సారి నేను చాలా మార్పులను గమనించాను, గతంలో కంటే ఇప్పుడు చాలా మెరుగ్గా సేవలు అందిస్తున్నారు. రోగుల పట్ల వారు చూపిస్తున్న శ్రద్ధకు నేను ఎంతో ఆనందపడ్డాను. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను.


ఎ. నళిని కుమారి
తొట్టంబేడు, చిత్తూరు జిల్లా.
8985938167

# తీవ్రమైన చెవినొప్పికి శస్త్రచికిత్సతో పరిష్కారం

- పుట్టుకతోనే చెవి నుండి చీము.
- ఎముకలో నిండిన చీము తొలగింపు.
- చెవి ఆకృతి మారకుండా శస్త్రచికిత్స విజయవంతం.

నెల్లూరు జిల్లా, కోవూరుకు చెందిన ఎన్.రమణమ్మ(58) అనే మహిళ పుట్టుకతోనే చెవిలో చీము కారడం సమస్యతో బాధపడుతూ అనేక హాస్పిటల్స్‌నందు చూపించుకున్నా సమస్య పూర్తిగా నయం కాకపోవడంతో విసిగి వేసారిపోయింది. ఆ బాధను ఇంతకాలం భరిస్తూనే వచ్చింది. కానీ బంధువులకు వివరించారు. Anterior position of lateral sinus.

డాక్టరు గారు మహిళకు ఉన్న క్లిష్టమైన పరిస్థితికి Inside out Techneque, Canal wall up, modified radical mastoidectomy ద్వారా రక్తనాళం అడ్డుగా ఉన్నా, ఎముకలోని నిండిన





గత నెల రోజుల నుంచి చెవిలో చీము తోపాటు రక్తం కారడం మొదలయ్యి నొప్పి భరించలేనంత తీవ్రం కావడంతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ జి. రమేష్ బాబు గారిని సంప్రదించింది.

డాక్టరు గారు ఆమె సమస్యను పూర్తిగా అడిగి తెలుసుకుని, అవసరమైన చీము పరీక్షలు, మైక్రోస్కోపిక్ ఎగ్జామినేషన్, సీటీస్కాన్, వినికిడి పరీక్షలు నిర్వహించి, Right Chronic Suppurative Otitis Media, Attico Antral Diesease అనే ఎముక తినే చెవి చీము రంధ్రం అనే అరుదైన వ్యాధి వచ్చిందని నిర్ధారించారు. అంతే కాకుండా చెవి రంధ్రం మరియు ఎముకకు అడ్డంగా రక్తనాళం ఉన్నట్టుగా గుర్తించి, శస్త్రచికిత్స సంక్లిష్టమైనదని పేషంట్ చీమును పూర్తిగా తొలగించడమే కాకుండా, వినికిడి ఎముకలోని లోపాలను సరిచేసి ద్వారా తిరిగి వినపడేట్లు చేసి, యధాతథంగా చెవి ఆకృతి కూడా మారకుండా శస్త్రచికిత్సను విజయవంతం చేసారు.

ఈ సందర్భంగా డా॥ రమేష్ బాబు గారు మాట్లాడుతూ ఎముక తినే చెవి చీము రంధ్రాలు తరచుగా వస్తుంటాయి కానీ రక్తనాళం అడ్డుగా ఉండి, శస్త్రచికిత్స విషయంలో సంక్లిష్టంగా ఉండడం చాలా అరుదుగా ఉంటాయని, అయినప్పటికీ నారాయణ హాస్పిటల్‌లోని అత్యాధునిక పరికరాలు, శస్త్రచికిత్సలలోని అధునాతన పద్ధతులను ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

ఆపరేషన్ తరువాత నొప్పి పూర్తిగా తగ్గిపోయి, చీము, రక్తం రావడం ఆగిపోయి, వినికిడి కూడా



**డా॥ రమేష్ బాబు**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**

రావడంతో పేషంట్ ఆనందంతో డాక్టర్ రమేష్ బాబు గారికి, తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్స అందించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి జీవితాంతం ఋణపడి ఉంటానని తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ వి.వి. శేషమ్మ గారు, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ పి. ప్రతిమ గార్లు మాట్లాడుతూ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డా॥ రమేష్ బాబు గారిని మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. నారాయణ హాస్పిటల్‌లోని వసతులు, సదుపాయాలు, అత్యంత అధునాతన



పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం, ఎల్లవేళలా వైద్య సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎంతో ఖర్చుతో కూడుకున్న శస్త్రచికిత్సలను సైతం చాలా తక్కువ ఖర్చుతో నిర్వహించి, సామాన్యులకు సైతం మెరుగైన వైద్యం అందించేందుకు యాజమాన్యం పూర్తిగా సహకరిస్తుందని, ఈ అవకాశాన్ని రోగులు అందరూ ఉపయోగించుకుని, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# వైద్యసేవలందించి

## ఏడేళ్ల నా కలకు రూపమిచ్చారు... నన్ను మాతృమూర్తిగా నిలిపారు...



**డా॥ ఎస్. లావణ్య**
**ప్రొఫెసర్ & ఇన్‌ఛార్జి హెచ్‌వోడి**
**కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**

నెల్లూరు జిల్లా, గూడూరుకు చెందిన ఎన్.రామసుబ్బమ్మ(33) అనే మహిళ వివాహానంతరం 2014లో మొదటిసారిగా గర్భం దాల్చింది. కానీ ఆమెకు ఆ ఆనందం ఎంతోసేపు నిలువలేదు. బిడ్డ కడుపులోనే చనిపోవడంతో అత్యవసరంగా ఆపరేషన్ చేసి తల్లి ప్రాణాలను కాపాడారు. అయితే ఆమె బ్లాడర్‌కు గాయం అయిన కారణంగా మూత్రవిసర్జన సమస్య మొదలైంది. ఇందుకు ఆమె నారాయణ హాస్పిటల్‌లోని యూరాలజిస్ట్ వద్ద శస్త్రచికిత్స చేయించుకున్నారు. అనంతరం ఈ సమస్యతో పాటు ఆమెకు ఇతర ఆరోగ్య సమస్యలు తోడవడంతో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వద్ద కూడా చికిత్స తీసుకున్నారు. అప్పటి నుంచి అనేకమార్లు గర్భం ధరించినప్పటికి, తనకున్న అనారోగ్య సమస్యల వలన గర్భస్రావం జరుగుతూ, తల్లి కావాలనే తన కోరిక కలగానే మిగిలిపోతుందేమోనని కలత చెందేది.



అయితే ఈసారి గర్భందాల్చిన తను నేరుగా నారాయణ హాస్పిటల్‌లోని కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని ప్రొఫెసర్ & ఇన్‌ఛార్జి హెచ్‌వోడి డా॥ ఎస్. లావణ్య గారిని సంప్రదించింది. డాక్టర్ లావణ్య గారు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భం నిలవక పోవ డానికి గల కారణాలను ఆమెకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు చేయవలసిన చికిత్స గురించి వివరించగా అందుకు వారు అంగీకరించడంతో, నారాయణ హాస్పిటల్‌లోని యూరాలజి వైద్య బృందం, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్య బృందం సహకారం తీసుకుని ఎంతో క్లిష్టమైన కాన్పును విజయవంతం చేసి పండంటి పాపను ఆమెకు అందించి, మాతృత్వాన్ని ప్రసాదించారు.

ఈ సందర్భంగా డా॥ ఎస్. లావణ్య గారు మాట్లాడుతూ పేషంట్‌కు గతంలో బ్లాడర్‌కు ఇంజ్యూరీ అయిన కారణంగా మూత్రవిసర్జన సమస్యకు పెద్ద పేగును అమర్చి గర్భం నిలిచేలా చూశారు. అలాగే తల్లికి, బిడ్డకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు తీకోవలసిన పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ.. యూరాలజి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి వైద్యుల సహకారంతో విజయవంతంగా కాన్పు చేయడం జరిగిందని తెలిపారు.

**నాపాలిట ప్రత్యక్ష దేవుళ్ళగా నిలిచారు.**

అనారోగ్యం కారణంగా పలు హాస్పిటల్స్‌లో ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. వేదన తప్ప వ్యాధి నయం కాలేదు. గర్భం నిలిచేది కాదు. చివరగా నారాయణ హాస్పిటల్‌కు రాగా, అన్ని పరీక్షలు చేసి నా ఆరోగ్య పరిస్థితిని వివరించారు. అప్పటి నుండి మూడు విభాగాల వైద్యనిపుణులు క్రమంతప్పకుండా నా ఆరోగ్యపరిస్థితిని తెలుసుకుంటూ తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తుండేవారు. ఈ నేపధ్యంలో నా గర్భం నిలిచింది. నవమాసాలు నిండిన తరువాత శస్త్రచికిత్సల అనంతరం ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చాను. అన్ని విధాల నా ఆరోగ్యం మెరుగుపడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న వైద్యనిపుణులకు, నర్సింగ్ సిబ్బందికి ముఖ్యంగా ఆధునిక సౌకర్యాలు, అధునాత పరికరాలు అందుబాటులో వుంచి అన్ని వ్యాధులకు వైద్యసేవలు అందిస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి నాహృదయపూర్వక కృతజ్ఞతలు.

**ఎన్.రామసుబ్బమ్మ**, గూడూరు

# పొడి దగ్గుతో పడలేకున్నారా ?



**డా॥ ప్రసన్నపూర్ణ**
**ప్రొఫెసర్ & హెచ్‌వోడి**
**శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**


సాధారణంగా ఋతువులు మారుతున్నపుడు అంటే ఒక సీజన్ నుండి ఇంకో సీజన్‌లోకి అడుగుపెడుతున్నపుడు శరీరంలోని రక్షణ వ్యవస్థ త్వరగా వాతావరణ మార్పులకు అనుగుణంగా సర్దుబాటుకాక, తేలికగా ఇన్‌ఫెక్షన్ బారిన పడే అవకాశముంటుంది. ఇలా సీజన్ మారుతున్న సందర్భంలో జలుబు, జ్వరం వంటి సమస్యలతో పాటు చాలామంది పొడిదగ్గుతో వేధించబడుతుంటారు.

వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, పరాన్న జీవుల వలన కలిగిన ఇన్‌ఫెక్షన్ నుండి న్యుమోనియా, టి.బి., క్యాన్సర్ లేదా అలెర్జీ, ఆస్థమా వంటి ఏ వ్యాధి లక్షణమైన కావచ్చు. మొదట పొడిదగ్గుతోనే ఆరంభమై బాధిస్తుంటుంది. గొంతు, ముక్కులో ప్రారంభమైన ఇన్‌ఫెక్షన్, ఊపిరితిత్తుల వరకూ ప్రయాణించి, శ్వాస మార్గాల లోపల ఉండే 'మ్యూకోసా' పొరను దెబ్బతీస్తాయి. ఫలితంగా పొడిదగ్గు మొదలై సతాయిస్తుంది. సాధారణంగా ఏ దగ్గు అయినా, వారం రోజులలో తగ్గాలి. వారం దాటినా పొడి దగ్గు వేధిస్తుంటే మాత్రం వైద్యనిపుణిని సంప్రదించడం మంచిది. దగ్గుతోపాటు జ్వరం, తలనొప్పి, ఆయాసం ఉంటే రక్తపరీక్ష, ఊపిరితిత్తుల ఎక్స్‌రే, శ్వాసకోశాల పరీక్ష చేయించుకోవాలి.

**జాగ్రత్తలు :** వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు వెంటనే డాక్టరును సంప్రదించాలి. చల్లటి పదార్థాలు, కూల్ డ్రింక్స్, స్వీట్స్ తీసుకోకూడదు. చల్లటి గాలికి వెళ్లే ముందు మాస్క్ ధరించాలి. ఆల్కాహాల్, పొగతాగే అలవాటు ఉన్నవారు వెంటనే మానేయాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు, ప్రాణాయామం, యోగా నిత్యం చేయాలి.

**చికిత్స :** వ్యాధిలక్షణాలను, ఉద్రేక, ఉపశమనాలని వ్యక్తి శరీరతత్వాన్ని దృష్టిలో ఉంచుకుని, చికిత్స చేసిన పొడి దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు.

# ఇది ఒక మానసిక రుగ్మత సత్ఫలితాన్నిచ్చే చికిత్స ఉంది...






**డా॥ వి.వి. శేషమ్మ**
**ప్రొఫెసర్ & మెడికల్ సూపరింటెండెంట్**
**మానసిక వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**


## ఫోబియా

**ఏ విషయం గురించయినా అతిగా భయపడడాన్ని ఫోబియా అంటారు. మానసిక సమస్యల్లో చాలా తరచుగా కనబడేదీ.. ఎక్కువ మందిని వేధించేదీ... జీవితాల్ని చాలా ఇబ్బందికరంగా మార్చేదీ.. ఫోబియా ! అంతే కాదు.. చికిత్సతో సంపూర్ణంగా నయమైపోయేది కూడా ఈ ఫోబియాలే కావటం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం !**

**ఫోబియా అంటే ప్రధానంగా భయం అది కూడా అర్ధరహితమైన భయం, సాధారణంగా ఎవరూ భయపడని, ఎవరికీ భయం కలిగించని వాటి పట్ల మనం భయపడుతుండటం.**

### ఫోబియాల ప్రత్యేకత

నిజానికి దాన్ని అనుభవిస్తున్న వ్యక్తికి కూడా తెలుస్తూనే ఉంటుంది. ఆ భయానికి అర్ధం లేదనీ, భయపడాల్సిన అవసరమే లేదని ! అయినా కూడా ఆ సన్నివేశం, ఆ సంఘటన, లేదా ఆ వస్తువు ఎదురైనప్పుడు ఉన్నట్టుండి విపరీతమైన ఆందోళనకు గురవుతుంటారు. సాధ్యమైనంత వరకూ దానికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. ఒక దశలో దానికి దూరంగా ఉండేందుకు ఎన్ని కష్టాలకైనా సిద్ధపడుతుంటారు. దీనివల్ల జీవితం తీవ్రంగా ప్రభావితమవుతుంటుంది. నిజానికి దీన్ని వదిలించుకోవటం కష్టమేం కాదు. ఈ విషయంలో మానసిక చికిత్సా రంగం మంచి ఫలితాలను అందిస్తోంది. ఫోబియాల జాబితాకు.. భయానికి గురిచేస్తున్న అంశాలకు అంతులేదు. దాదాపు 500లకు పైగా భయాల గురించి తరచుగా వింటుంటాం. కానీ స్థూలంగా చెప్పుకోవాలంటే ఈ ఫోబియాలు రెండు రకాలు.

1. నిర్దిష్టమైన అంశాలు, వస్తువులు, సందర్భాల పట్ల భయం. దీన్నే మానసిక చికిత్సా రంగంలో 'స్పెసిఫిక్ ఫోబియా' అంటారు.

2. సామాజికంగా నలుగురిలోకి వెళ్లినప్పుడు ఎదురయ్యే 'సోషల్ ఫోబియా'. చిన్నచిన్న అంశాల పట్ల భయాలు పెంచుకోవటమన్నది ఇతరులకు చాలా హాస్యాస్పదంగా అనిపించొచ్చు, కానీ దాన్ని అనుభవించే వారికి మాత్రం అది నిజంగా పెనుభూతమే !

### ఒక ఉదాహరణ

ఒకరికి కుక్కలంటే భయం అనుకుందాం. అంతా కుక్కలను పెంచుకుంటూనే ఉన్నారు. అదేమంత భయపడాల్సిన జంతువు కాదని వారికీ తెలుస్తూనే ఉంటుంది. వాళ్లూ మనసులో అనుకుంటూనే ఉంటారు. నిజంగా కుక్క ఎదురుగా కనిపించేంత వరకూ బాగానే ఉంటారు కూడా, కానీ ఒక్కసారి ఆ జంతువు ఎదురైతే మాత్రం.. తీవ్రమైన ఆందోళనలోకి, భయంలోకి జారిపోతారు. ఈ భయం ఎంత దూరం వెళుతుందంటే ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోవటానికి కూడా ప్రయత్నిస్తారు. చివరికి ఎక్కడైనా కుక్క ఉందని ముందే తెలిస్తే.. ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొనటానికి సిద్ధపడుతారు గానీ ఆ ప్రాంతానికి వెళ్లటానికి మాత్రం ఇష్టపడరు.

### ఇంకో ఉదాహరణ

ప్రయాణమంటే భయం. ఊరొదిలి వెళ్లాలంటే భయం. సాధారణంగా బాగానే ఉంటారు, కానీ ఎక్కడికైనా వెళ్లాలంటే ఎక్కడలేని భయం ముంచుకొచ్చేస్తుంది. దీంతో మొత్తానికి ప్రయాణాలనే వాయిదా వేస్తుంటారు. ఇలా ఏళ్లతరబడి రైళ్లు, విమానాలు, బస్సులు ఎక్కని వాళ్లు, ఊళ్లకెళ్లని వాళ్లు ఎంతో మంది ఉన్నారు. విమానాశ్రయాల వరకు వెళ్ళి వెనుదిరిగి వచ్చేవారున్నారు. ఉద్యోగ రీత్యా క్యాంపులు, ప్రయాణాలు అనివార్యమైనా సరే.. భయానికి లొంగిపోయి చివరికి ప్రమోషన్ల వంటివి వదులుకునే వాళ్లు కూడా ఎంతో మంది. ఇలా వీళ్ల దైనందిన జీవితంలో భయాలను తప్పించుకు తిరిగేందుకు, సాధ్యమైనంత వరకూ వీటికి దూరంగా ఉండేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరికి లిఫ్టులంటే భయం. లిఫ్టు ఎక్కకుండా ఉండేందుకు పదిపదిహేను అంతస్తులైనా మెట్లు ఎక్కటానికి సిద్ధపడుతుంటారు. పైగా తమ భయం బయటపడకుండా దాచిపెట్టుకునేందుకు.. మెట్లు ఎక్కితేనే ఆరోగ్యం.. ఇదే మంచిదని వాదన కూడా చేస్తుంటారు.

చాలా రకాల ఫోబియాల్లో ప్రధానంగా కనబడేది.. తమ నియంత్రణలో లేని అంశాల పట్ల భయం పెంచుకోవటం. ఉదాహరణకు కొందరికి రైలు ప్రయాణాలంటే భయం. హఠాత్తుగా ఏదైనా జరిగితే రైళ్లను మనం నియంత్రించలేం, అది మన చేతుల్లో ఉండదని భయపడుతూ ఎంత దూరమైనా సొంతకార్లలో వెళుతుంటారు. ఇలా పరిస్థితులు మన నియంత్రణలో ఉండవు, వాటిని మనం నిర్దేశించలేమన్న సందర్భాల్లో భయం, ఫోబియాలు ఎక్కువ అవుతుంటాయి.

### భయంలో ఏమవుతుంది ?

తమకు భయాన్ని కలిగించే సందర్భం ఎదురవగానే విపరీతమైన మానసిక ఒత్తిడి మొదలవుతుంది. గుండె దడ, నిస్సత్తువ, చెమటలు, ఊపిరి వేగంగా తీసుకోవటం, మరో ఆలోచన లేకపోవటం, ఇక్కడి నుంచి పారిపోకపోతే మరుక్షణంలో ఏదైనా అయిపోతుందన్న ప్రాణ భయం.. ఇవన్నీ ఒక్కసారిగా ముప్పిరిగొంటాయి. ఈ సందర్భమేదో పది సెకండ్లే ఉన్నా.. అదే ఒక యుగంలా అనిపిస్తుంటుంది. ఈ ఫోబియాలు ఆరోగ్యపరంగా పెద్దగా ఇబ్బందులు తెచ్చిపెట్టకపోయినా జీవనశైలిని, దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఇబ్బందుల్లోకి నెట్టటం వీటిలో ముఖ్యాంశం.

### భయాలు... రకాలు

ఎక్రోఫోబియా (ఎత్తైన ప్రదేశాలంటే భయం), క్లాస్ట్రోఫోబియా (ఒంటరితనం అంటే భయం), నెక్రోఫోబియా (చావు అంటే భయం), పైరోఫోబియా (అగ్గి అంటే భయం), హీమోఫోబియా (రక్తం అంటే భయం), హైడ్రోఫోబియా (నీరు అంటే భయం)



### చికిత్సతో పూర్తి ఫలితాలు :

సరైన చికిత్స తీసుకుంటే ఫోబియాలను చాలా వరకూ పూర్తిగా పోగొట్టుకోవచ్చు. చికిత్సలో భాగంగా ముందు వీరికి ఆందోళన, మానసిక ఒత్తిడి తగ్గేందుకు 'యాంటీ యాంగ్జైటీ' మందులు, 'యాంటీ డిప్రెసెంట్లు' ఇస్తారు. మానసికంగా విశ్రాంతంగా ఉండేలా.. 'రిలాక్సేషన్ టెక్నిక్స్' నేర్పిస్తారు. వీటితో కొంత కుదుటపడిన తర్వాత.. ఫోబియాలు పోగొట్టేందుకు అత్యంత కీలకమైన 'బిహేవియర్ థెరపీ' ఆరంభిస్తారు. దీనిలో ప్రధానంగా రెండు విధానాలుంటాయి.

### మొదటి చికిత్సా పద్ధతి

సాధారణంగా దేనికి భయపడుతున్నారో అదంటే భయాన్ని పోగొట్టేందుకు మానసికంగా ముందు సన్నద్ధం చేస్తారు. దీన్నే సిస్టమాటిక్ డీసెన్సిటైజేషన్ అంటారు. ఈ దశలో... ఊహించుకోవటం ముఖ్యమైన దశ. ఉదాహరణకు లిఫ్ట్ ఎక్కటమంటే భయం అనుకుంటే ముందు లిఫ్ట్ ఎక్కుతున్నట్టుగా ఊహించుకోవటంతో మొదలుపెట్టిస్తారు. ఎక్కకపోతే పని జరగనట్లు, ఎక్కుతున్నట్టు ఊహించుకునేలా చేస్తారు. మామూలుగా ఇలా ఊహిస్తున్నప్పుడు కూడా వీరిలో ఆందోళన పెరుగుతుంటుంది. దీన్ని తగ్గించటానికి 'సైకలాజికల్ రిలాక్సేషన్ టెక్నిక్స్' ఉపయోగిస్తూ ప్రయత్నిస్తారు... ఇలా క్రమేపీ ఊహల్లో భయం తగ్గుతున్నపుడు.. మెల్లగా వాస్తవిక పరిస్థితుల్లోకి తీసుకెళతారు. లిఫ్ట్ ఎక్కద్దులే... పక్కన నిలబడి చూడు.. తర్వాత ఎక్కి మొదటి అంతస్తు వరకే వెళ్లి వచ్చేద్దాం.. అంటూ పక్కన ఒకరిని తోడు ఇచ్చి పంపిస్తూ.. ఇలా క్రమేపీ వాస్తవానికి దగ్గరగా తీసుకువెళతారు. ఈ ప్రక్రియతో భయం తగ్గుతూ.. ఆత్మవిశ్వాసం పెరుగుతుంటుంది. అలాగే భయపెడుతున్నదేమిటో రాయించి.. ఏ భయం ఎక్కువ ఆందోళన సృష్టించి పెడుతోంది ? దేన్ని ముందుగా మనం ఎదుర్కొనాలన్నది నిర్ధారిస్తారు. చివరికి ఆ వస్తువు, ఆ పరిస్థితి దగ్గరి వరకూ తీసుకువెళ్లి.. ఆ భయాన్ని సంపూర్ణంగా పోగొట్టటం ఇందులో ముఖ్యాంశం.

### రెండవ చికిత్సా పద్ధతి

ఏదంటే భయమో దాన్నే బలవంతంగా ముందు పెట్టేయటం మరో విధానం. దీన్నే 'ఫ్లడింగ్ టెక్నిక్' అంటారు. ఉదాహరణకు లిఫ్ట్ అంటే భయపడుతుంటే ఒక్కసారే దాన్లోకి తీసుకువెళ్లిపోతారు. ఒక్కసారే ఇలా జరిగేసరికి మొదట్లో కొద్దిగా ఆందోళన చెందినా.. క్రమేపీ అందులో ఎక్కినా తనకేం జరగటం లేదన్న నమ్మకం, ఇక తనకేం కాదన్న భరోసా కలుగుతుంది. దీంతో మనిషి క్రమేపీ వాస్తవికమైన పరిస్థితుల్లో భయం అక్కర్లేదని గుర్తిస్తారు. నిపుణులు పక్కన ఉండే ఇలా చేస్తారు.

భయాలను 'సిస్టమాటిక్ డీసెన్సిటైజేషన్' ద్వారా చాలా వరకూ ఎదుర్కొనొచ్చు. దానికి కొన్ని వారాలు పట్టొచ్చు. అయితే ఫ్లడింగ్ టెక్నిక్‌లో మాత్రం ఒకటిరెండు రోజుల్లోనే పరిస్థితి చక్కబడుతుంది. ఈ చికిత్సా విధానాలు సమర్ధంగా పనిచేస్తాయి. అయితే ఓపిగ్గా చికిత్స తీసుకోవటం ముఖ్యం.

కొందరికి 'కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ' బాగా ఉపయోగపడుతుంది. దీనిలో ఏ ఆలోచన భయాన్ని తెచ్చిపెడుతోందన్నది గుర్తించటం, దానిలోని అసంబద్ధతను చర్చించటం, ఆ ఆలోచన వచ్చినపుడు దాన్ని ఎలా ఎదుర్కొంటామన్నది శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. ఎంతోమంది ఫోబియాలతో నిత్యం సతమతమువుతున్నా గానీ చికిత్సకు ముందుకు రారు. ఫలితంగా హాయిగా జీవించే పరిస్థితి లేకుండా చేసుకుంటుంటారు. దీనివల్ల ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలూ పెరుగుతాయి. కాబట్టి ఇలాంటివి వదిలించుకోవటమే ముఖ్యమని గుర్తించాలి.

# మింగడం ఇబ్బందిగా ఉందా? మీ అవగాహన కోసం



డా॥ వి. కృష్ణ చైతన్య
ప్రొఫెసర్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం.



శ్వాస తీసుకోవడం, రెప్పలను ఆర్పటంలాగే మింగడాన్ని కూడా మనం తేలికగా చేస్తుంటాము. ఈ మూడు చర్యలూ మన ప్రయత్నం లేకుండా వాటికవి జరిగిపోతుండటం వలన మనం పెద్దగా పట్టించుకోము. ఏదైనా ఇబ్బంది ఏర్పడినప్పుడు తప్ప!

మింగడం విషయంలో ఆయా భాగపు కండరాల సంకోచ వ్యాకోచాలు నరాల ప్రేరణల మధ్య ఎంతో సమన్వయం ఉండాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఎక్కడ చిన్న అపశృతి దొర్లినా మనం ఎంతో ఇబ్బందిపడాల్సి వస్తుంది.

మింగడం అంటే ఆహారం గానీ, నీరు గానీ గొంతు పై భాగం నుంచి అన్నవాహిక పొడుగునా, జీర్ణాశయం పై భాగం వరకూ ప్రయాణించే చర్య. ఈ ప్రయాణ మార్గంలో ఎక్కడ ఏ చిన్న భాగం దెబ్బ తిన్నా అది మింగటానికి అవరోధం అవుతుంది. మింగటం ఇబ్బంది అవుతుంది. మింగటం బాధాకరంగా, ఇబ్బందిగా ఉండేట్లు చేసే అంశాలు ఎన్నో ఉన్నాయి. అయితే వీటిలో చాలా భాగం తాత్కాలికంగా వచ్చిపోయేవి మాత్రమే ఉంటాయి. అయితే మింగటం ఇబ్బంది ఉండటం ఏ కొద్ది రోజులో కాక, ఇంకా ఎక్కువ రోజులు కొనసాగి, రానురాను పరిస్థితి దిగజారుతున్నట్లుగా అనిపించి అందుకు పైకి ఏ కారణమూ కనిపించకపోతే దానిని సీరియస్ విషయంగా తీసుకుని వెంటనే పరీక్షలు జరిపించుకోవాల్సి ఉంటుంది. మింగటంలో సమస్యలు ఏర్పడుతున్నపుడు దానిని నిర్లక్ష్యం చేయకుండా డాక్టరుకు చూపించుకోవడం అవసరం. మింగడంలో ఇబ్బంది కలిగించే కారణాలను పరిశీలిద్దాం.

### గొంతు భాగంలో ఇబ్బంది :

ముద్ద నోటిలో పెట్టుకుని నమిలి మింగబోతుండగా గొంతు మొదటి (పై) భాగంలో ఇబ్బంది, నొప్పిగా అనిపిస్తే అది ఫారింక్స్‌కు సంబంధించిన సమస్యగా భావించవచ్చు. ఆహారం కిందకి దిగుతున్నప్పుడు ఇబ్బంది అనిపిస్తే అన్నవాహికలో ఏదైనా లోపం ఉండి ఉంటుంది. ఇలాంటి పరిస్థితిలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. అన్నవాహికలోపల అల్సర్ గానీ, క్యాన్సర్‌గానీ ఏర్పడి ఉండటం. పక్కనే ఉన్న గ్రంథులు వాపు చెంది అన్నవాహికను నొక్కి పడుతుండటం. గుండె నుంచి రక్తాన్ని శరీర భాగాలకు తీసుకు వెళ్లే బృహద్ధమని వ్యాకోచించడం. ఆహారాన్ని సరిగ్గా నమలక గట్టి, పెద్దపెద్ద ముద్దలను మింగడం వలన కూడా ఆహారం మింగుతున్నప్పుడు ఇబ్బంది కలుగవచ్చు. ఘన, ద్రవాహారాలు రెండింటితోనూ ఇబ్బంది కలుగుతుంటే అన్నవాహిక పూర్తిగా పూడుకుపోయి ఉండవచ్చు. కంతి ఏర్పడి ఉండవచ్చు. అన్నవాహికలో నరాల సంబంధమైన అస్తవ్యస్థత ఏర్పడి ఉండవచ్చు. లేదా అక్కడి కండరాల పటుత్వం సడలటం కూడా కారణం అయి ఉండవచ్చు. ఈ స్థితి సంభవిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. ఘనాహారాన్ని మింగుతున్నప్పుడు సాఫీగానే ఉండి, ద్రవాహారాన్ని మింగుతున్నప్పుడు మాత్రమే ఇబ్బంది కలుగుతుంటే లోపం అన్నవాహికది కాక, ఆ పైభాగాన ఉండే గొంతు తాలూకు నరాలు, కండరాలు బలహీనపడటం వలన అయి ఉంటుంది. మింగుతున్న ద్రవంలో కొంత వెనక్కు వెళ్లి ముక్కుద్వారా బైటకి వచ్చేయడానికి కారణం పక్షవాత రోగుల్లో మింగటానికి సంబంధించిన యంత్రాంగం బలహీనపడటం.

### ఘనాహారంతోనే ఇబ్బంది :

అన్నవాహిక ఇరుకుగా కావటం వలన ఇలా జరుగుతుంది. బహుశా లోపల క్యాన్సర్ రావడం వలన మింగుతున్నప్పుడు ఏ గట్టిపదార్థమో గీసుకుపోవడం వలన అయి ఉండవచ్చు. ఇది అత్యవసరంగా వైద్య సహాయం పొందాల్సిన స్థితి.

### నెలలు గడిచినా తగ్గకపోతే :

నెలలు గడిచినా సమస్య తొలగకపోతే దానికి కారణం అన్నవాహికకు క్యాన్సర్ సోకడమై ఉంటుంది.

స్వరపేటిక, అన్నవాహిక రెండూ ఒకదాని పక్కన మరొకటి ఉంటాయి. స్వరపేటిక గాలిని ఊపిరితిత్తులకు చేరవేస్తుంటే, అన్నవాహిక ఆహారాన్ని జీర్ణాశయానికి చేరవేస్తుంటుంది. రెండింటిలో దేనికి సమస్య ఏర్పడినా, అది రెండవ దానిపై ప్రభావం చూపుతుంది. మింగటంలో ఇబ్బంది కలగడానికి రెండు వారాల ముందు నుంచి గొంతు బొంగురుపోయి ఉంటే అది స్వరతంత్రుల సమస్య అయి ఉంటుంది. అలా కాకుండా, మింగటానికి ఇబ్బంది కలగటం ప్రారంభించిన తరువాత కొన్నాళ్లకు గొంతు బొంగురుతనం కూడా కనిపిస్తే అది అన్నవాహికకు క్యాన్సర్ సోకడం వలన అయి ఉంటుంది. క్యాన్సర్ సోకిన భాగం స్వరతంత్రులను నియంత్రించే నరాన్ని నొక్కడం వలన ఇలా జరుగుతుంది.

### వాంతులతో పోతే :

అన్నవాహిక కండరాలలో పటుత్వం పోయి ఉంటుంది. లేదా అన్నవాహిక తిత్తిబుడగలా బైటికి రావడం వలన అయి ఉంటుంది. దీనిని అసోఫేజియల్ డైవర్టిక్యులమ్ అంటారు. డైవర్టిక్యులమ్ ఏర్పడినప్పుడు తిన్న ఆహారం తిత్తిలోకి చేరుకుని దానిని నింపుతుంది. తిత్తిలో నిండుకున్న ఆహారాన్ని ఖాళీ చేయడటం కోసం వాంతులు మొదలవుతాయి. వాంతులతో తిత్తి ఖాళీ అయ్యేదాకా మనిషికి ఉపశమనం లభించదు. తిత్తిలోని ఆహారం పులవడం వలన ఆ మనిషి శ్వాస దుర్వాసన కొడుతుంది.

### నడక ఇబ్బందిగా మారితే :

మింగుతున్నప్పుడు ఇబ్బందితోపాటు నడక కూడా ఇబ్బందిగా మారితే పక్షవాతం, మెదడుకు సంబంధించిన వ్యాధులు మయస్తీనియా గ్రావిస్, మల్టిపుల్ స్ల్కిరోసిస్ వంటి నరాల సంబంధ వ్యాధులు కారణం కావచ్చు.


### తల పైకెత్తి తింటే నొప్పి లేనప్పుడు :

మామూలుగా మింగుతున్నప్పుడు నొప్పి ఉండి, తల పైకెత్తి మింగితే నొప్పి లేకపోవడం అన్నవాహిక లోపం కాక, ఫారింక్స్‌లో ఏదో సమస్య ఉండటం వలన అయి ఉంటుంది.

### నలుగురిలో మింగడం సమస్య అయితే :

ఆందోళన, నరాల బలహీనత, మానసిక ఒత్తిళ్లు మొదలైన వాటి వలన నలుగురిలో ఉన్నపుడు గుటకపడటానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది. ఇది పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది.

# చిగుళ్ల సమస్యకు మందులే కారణమా...? అది ఎంతవరకు...



డా॥ విజయ్ కుమార్ .చావా
ప్రొఫెసర్ & హెచ్ఓడి
పెరియోడాంటిక్స్ విభాగం
నారాయణ డెంటల్ హాస్పిటల్

చాలా మంది శ్రద్ధ పెట్టడం లేదుగానీ అధిక రక్తపోటు (హైబీపి)కు, గుండె జబ్బులకు, మూత్రపిండాల వ్యాధులకు వాడే మందులతో, అలాగే ముట్టుడిగిపోయే దశలో స్త్రీలకు వాడే ఈస్ట్రోజన్ మాత్రలతో, అలర్జీ బాధితులు వాడే స్టిరాయిడ్లు, ఫిట్స్‌కు వాడే ఫెనటాయన్ వంటి మందులతో.. చిగుళ్ల సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి.

ముఖ్యంగా బీపీకి చాలా సర్వసాధారణంగా వాడుతుండే మందుల వల్ల కొన్నిసార్లు చిగుళ్లన్నీ కూడా చాలా పెద్దగా వాచిపోయి, నోరు తెరవటం, మూయటం కష్టంగా తయారవుతుంది. ఈ మందు వల్ల ఇలా జరగొచ్చని తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అలాగే మూత్రపిండాల మార్పిడి చేయించుకున్న వారికి సైక్లోస్పోరిన్ అనే మందును నిరంతరాయంగా వాడుతుంటారు. దీనివల్ల చిగుళ్ల వాపు రావచ్చు. ఇలా మందుల మూలంగా చిగుళ్లవాపు అందరికీ రావాలనేమీ లేదు. దీనికి జన్యుపరమైన అంశాలు దోహదం చేయెుచ్చు. కొందరిలో మందు ఆరంభించిన పది రోజుల్లోనే చిగుళ్ల వాపు వస్తే మరికొందరిలో సంవత్సరమైనా రాకపోవచ్చు. మొత్తానికి బీపీ, మధుమేహం, కిడ్నీ జబ్బులు, ఫిట్స్ మందుల మూలంగా చిగుళ్ల వాపు వచ్చే అవకాశముందని గుర్తించాలి. వాపు మూలంగా సరిగా బ్రషింగ్ చేసుకోలేరు. దీంతో





ఇన్‌ఫెక్షన్, చిగుళ్ల నుంచి రక్తం, చీము, నోటి దుర్వాసన, పళ్లు కదలటం... ఇలా సమస్యలు వరస పెడతాయి. కాబట్టి ఈ మందులు వాడేవారు. తమ చిగుళ్ళు ఎలా ఉన్నాయెూ తరచుగా గమనిస్తూ ఉండాలి. వాపు వస్తుంటే వెంటనే వైద్యుల దృష్టికి తీసుకువెళితే మందులను మార్చి, వేరేవి ఇచ్చే అవకాశం ఉంటుంది. సైక్లోస్పోరిన్, నిఫిడపిన్ వంటి మందులను ఆపేసిన తర్వాత 6–8 నెలల్లోపు నెమ్మదిగా చిగుళ్ల వాపూ తగ్గుతుంది. మూర్ఛకు వాడే ఫినటాయిన్ మూలంగా వచ్చే వాపు ఆ మందులను ఆపేసినా తగ్గదు. వీరికి తప్పకుండా సర్జరీ చేయాల్సి వస్తుంది. కాబట్టి వైద్యులు కూడా సాధారణంగా దీనికి బదులు ప్రత్యామ్నాయ మందులను సూచిస్తుంటారు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలకు మందుల వాడే వారు కనీసం రెండు మూడు నెలలకు ఒకసారి తమ చిగుళ్ళు ఎలా ఉన్నాయో క్షుణ్ణంగా పరీక్షించుకోవాలి. ఏమాత్రం వాపు కనిపించినా డాక్టరును సంప్రదిస్తే ప్రత్యామ్నాయ మందులను సూచిస్తారు.

- **మరో సమస్య : మధుమేహ :** హైబీపీ బాధితులు తీసుకునే మందుల వల్ల నోటిలో నీరు ఊరటం తగ్గి తరచుగా పొడిబారుతుంటుంది. నిజానికి మన లాలాజలంలో చాలా రకాల రోగ నిరోధక కణాలుంటాయి. అటువంటి లాలాజలం తగ్గగానే నోటిలో నిరోధకశక్తి తగ్గుతుంది. రెండోది లాలాజలం దంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుంటుంది కూడా. ఇది తగ్గగానే ఆహార పదార్థాలు దంతాలకు అతుక్కుపోవటం ఎక్కువ అవుతుంది. దీంతో చిగుళ్ల వ్యాధి ఆరంభమవుతుంది. కాబట్టి మధుమేహం, హైబీపీలకు సంబంధించిన మందులు వేసుకుంటున్నప్పుడు ఇటువంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గుర్తించి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవటం అవసరం. వీళ్లు నీరు కాస్త ఎక్కువగా తాగడంతోపాటు ఉసిరికాయ ముక్కనుగానీ, నిమ్మ తొననుగానీ అప్పుడప్పుడు బుగ్గన పెట్టుకుంటే లాలాజల గ్రంథులు ఉత్తేజితమై లాలాజలం మరింత ఎక్కువగా ఊరే అవకాశం ఉంటుంది.
- **చికిత్స :** చిగుళ్ల వ్యాధికి కారణమేమిటన్నది చూడటం ప్రధానం. ఏ చిగుళ్ల వ్యాధిని తీసుకున్నా కూడా అది ఆరంభమయ్యేది పంటి మీద పేరుకునే పాచి... గారతోనే ! కాబట్టి రక్తం వస్తున్న ఆ తొలి దశలో క్లీనింగ్/స్కేలింగ్ చేయించుకుంటే సరిపోతుంది. వైద్యులు ప్రత్యేక పరికరాలతో చేస్తేనే ఈ గార తొలగిపోతుందిగానీ, ఎవరికి వారు తొలగించుకోవటం కష్టం. ఒకసారి గార శుభ్రం చేసేస్తే ఇక అక్కడి నుంచీ నిత్యం శుభ్రంగా బ్రషింగ్ చేసుకోవడం, జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఉండదు. ముఖ్యంగా హైబీపీ, మధుమేహం మందులు వాడేవారు దీనిపై అవగాహన పెంచుకోవాలి. పైగా ఈ మందులు వాడే వారిలో చిగుళ్లు వాచే ప్రక్రియ చాలా వేగంగా ఉంటుంది. కాబట్టి వీరు తమ చిగుళ్లు సరిగ్గానే ఉన్నాయా ? లేదా ? అన్నది తరచుగా చూసుకుంటూ ఉండాలి. ఏ మాత్రం రక్తం వస్తున్నా వెంటనే వైద్యులకు చూపించుకోవాలి. ఈ దశలో నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ లోపలికి వెళుతుంది. ఈ దశలో కేవలం క్లీనింగ్, యాంటీబయాటిక్స్‌తో సరిపోతుందా? లేక సర్జరీ అవసరమవు తుందా ? అన్నది వైద్యులు నిర్ధారిస్తారు.

# ప్రశ్న - జవాబు

**ప్ర : గైనెకోమాస్టియా అంటే ఏమిటి ? ఇది ఎందుకు వస్తుంది.**

జ : మగవారిలో స్తనాలు పెరిగితే ఎబ్బెట్టుగా ఉంటుంది, వాటిని భరించడము పురుషులకు కష్టమే. మగవారిలో స్తనాలు రావడమనే ఈ సమస్యను గైనెకోమాస్టియా లేదా హైపర్‌ట్రోఫి ఆఫ్ మేల్ బ్రెస్ట్ అని అంటారు. మగవారి రొమ్ముల్లో ఆడవారికి మల్లే పాలు స్రవించని గ్రంధులు, నాళాలు ఎక్కువ అవడం వలన ఈ సమస్య వస్తుంది. అప్పుడే పుట్టిన బిడ్డలలో తల్లి హార్మోనుల వలన కనిపించి, దానంతటదే తగ్గిపోతుంది. పెద్దవారిలోనూ, యవ్వనములోనూ ఈ పరిస్థితి ఏదో ఒక రకమైన వ్యాధి లేదా మారిన శరీర ఆరోగ్యపరిస్థితికి కారణము. యవ్వనంలో ఊబకాయం వలన వచ్చినది కాకపోతే దానంతటదే తగ్గిపోతుంది. లింగ సంబంధిత హార్మోన్‌ల అసమతుల్యత వలన, ఈస్ట్రోజెన్, యాండ్రోజన్ నిష్పత్తిలో తేడాలు రొమ్ము కణాలపైన ప్రభావము చూపడము వలన ఈ పరిస్థితి రావచ్చు.






**డా॥ టి. సునంద**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**ఎండోక్రైనాలజి విభాగం**
**నారాయణ హాస్పిటల్**


**ప్ర : డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోకపోతే ఎటువంటి అనర్ధాలు సంభవిస్తాయి ?**

జ : డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవాలి లేకపోతే అనర్ధాలు అధికం. డయాబెటిస్ చాలా జబ్బులకు మూలం, అదుపులో ఉంచుకోకపోతే ఆర్టెరీస్ రక్తనాళాలు దెబ్బతింటాయి. ముఖ్యంగా సన్నటి రక్తనాళాలకు ముప్పు ఉంటుంది. ఈ రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఎక్కువ. అలా రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వలన హార్ట్ఎటాక్ లేక స్ట్రోక్ లాంటవి రావచ్చు. పెద్ద రక్తనాళాలు మూసుకుపోయే ప్రమాదం ఉంది. కాళ్లల్లో రక్తనాళాలు దెబ్బతిని గాంగ్రిన్ లాంటివి కలిగే ప్రమాదం ఉంది. అధిక రక్తపోటు కలగవచ్చు. అది గుండెకు ప్రమాదము. ఆహార నియంత్రణ చాలా అవసరం. కొవ్వు పదార్ధాలను తగ్గించివేయాలి. కడుపునిండా తినకూడదు. ఖాళీ కడుపుతో ఉండకూడదు. నాలుగు గంటలకు ఒకసారి కొద్దికొద్దిగా తీసుకోవాలి. పీచు పదార్ధాలున్న ఆహారం తీసుకోవడం మంచిది. తీసుకున్న కేలరీలు ఖర్చు పెట్టడానికి రోజూ వ్యాయామం అవసరం. కదలికలు లేని జీవన విధానం ఇబ్బందులను తెస్తుంది.




**ప్ర : అవాంఛిత రోమాలకు పీసీవోడి కారణమా ?**

జ : నిజమే PCOD వల్ల ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్, Gonadotropins లాంటి హార్మోన్స్ అసమతుల్యత మొదలవుతుంది. దీని వలన టెస్టోస్టిరాన్ (మగవారి హార్మన్) పెరిగి అవాంఛిత రోమాలకు కారణమవుతుంది. PCOD ఉన్న ఆడవారిలో నెలసరి సమస్యలు, సంతానలేమి సమస్యలు వస్తాయి. అలాగే ఈ PCOD సమస్య ఉన్నపుడు ఇన్సులిన్ కూడా సరిగా పనిచేయకపోవడం వలన డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ సమస్యలు వస్తాయి.




---

**ప్ర : డయాఫ్రమాటిక్ హెర్నియా అంటే ఏమిటి ?**

జ : మన ఛాతిలో గుండె, ఊపిరితిత్తులు ఉంటాయి, పొట్టలో పేగులు, జీర్ణ అవయవాలు ఉంటాయి. ఇవి కలగలసి పోకుండా... రెండింటికి మధ్యలో ఓ అద్భుతమైన విభజన పొర ఉంటుంది. దీన్నే విభాజకపటలం... డయాఫ్రమ్ అంటారు. ఈ పొర అడ్డుగా ఉండడం వల్లనే జీర్ణాశయం, పేగులు వంటివి ఛాతిలోకి చొచ్చుకు రాకుండా కిందే ఉండిపోతాయి. మనం శ్వాస పీల్చి వదలడంలో కూడా ఈ పొర కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కొందరు పిల్లలకు పుట్టుకతోనే ఈ పొరలో కొంత లోపం, రంధ్రం ఉంటుంది. ఫలితంగా వీరిలో పేగులు, ప్లీహం వంటి జీర్ణ అవయవాలు ఛాతిలోకి చొచ్చుకుని వచ్చేస్తూ, బిడ్డ ప్రాణాల మీదకు తెస్తాయి. పుట్టుకతో వచ్చే ఈ సమస్యనే 'డయాఫ్రమాటిక్ హెర్నియా' అంటారు. దీన్ని గుర్తించి బిడ్డ పుట్టగానే సత్వరమే సర్జరీ చేయించకపోతే బిడ్డ ప్రాణాలకే ప్రమాదం. శరీరంలో కొన్ని అవయవాలు తమ స్థానం తప్పి, చుట్టుపక్కల ప్రాంతాల్లోకి చొచ్చుకువస్తుంటాయి. అడ్డుగా ఉన్న చర్మం గోడలను తోసుకువస్తుంటాయి. దీన్నే 'హెర్నియా' అంటారు. ఇవి ఉదర భాగంలో ఎక్కువ. గజ్జల ప్రాంతంలో చొచ్చుకు వచ్చే ఇంగ్వైనల్ హెర్నియా, బొడ్డు దగ్గర చొచ్చుకు వచ్చే అంబ్లికల్ హెర్నియా, అలాగే పొట్టలోపల విభాజకపటలం నుంచి పేగులు పైకి చొచ్చుకు పోతుండే 'డయాఫ్రమాటిక్ హెర్నియా' ఇలాంటివే. వీటిల్లో డయాఫ్రమాటిక్ హెర్నియా చాలా ప్రమాదకరమైందే కాదు ప్రాణాంతకమైంది కూడా. ఇది మగపిల్లల్లో ఎక్కువ.



**డా॥ మహీధర్ రెడ్డి**
**ప్రొఫెసర్ & హెచ్‌వోడి**
**జనరల్ సర్జరీ విభాగం**
**నారాయణ హాస్పిటల్**





**ప్ర : ఒవేరియన్ సిస్టులు అంటే ఏమిటి ? ఈ సమస్యకు చికిత్స ఏమిటి ?**

జ : హార్మోన్‌ల అసమతుల్యత వలన అండాశయాల్లో నీరులాంటి ద్రవం, రక్తం లేదా ఇతర ద్రవాలతో చేరిన సంచులు, గడ్డలు ఏర్పడతాయి. వీటినే 'ఒవేరియన్ సిస్టులు' అంటారు. సిస్టుల్లో ఉన్న పదార్ధాన్నిబట్టి, తయారయిన కారణాన్నిబట్టి వీటిని అనేక రకాలుగా విభజించారు. 1. ఫంక్షనల్ సిస్ట్ దీనిలో ఫొలికులార్ సిస్ట్, హెమరేజిక్ సిస్ట్, కార్పస్ లూటియల్ సిస్ట్ అని మూడు రకాలుంటాయి. 2. డర్మాయిడ్ సిస్ట్ 3. ఎండోమెట్రియోటిక్ సిస్ట్ లేదా చాక్‌లేట్‌సిస్ట్ 4. పాలిసిస్టిక్ ఓవరీస్ 5. సిస్టడినోమా సిస్ట్ సుమారు 90% ఒవేరియన్ సిస్టలు క్యాన్సర్‌గా మారవు. వీటి పరిమాణము, కలిగించే నొప్పిని బట్టి చికిత్స ఉంటుంది. పరిమాణము పెద్దవిగా ఉన్న వాటిని ఆపరేషన్ ద్వారా తొలగించడం జరుగుతంది.



**డా॥ వి. సీతాలక్ష్మి**
**ప్రొఫెసర్, కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**




---

**ప్ర : రక్తహీనత అంటే ఏమిటి ?**

జ : "అనీమియ" అని ఇంగ్లీషులో అంటాము. మనిషి శరీరంలో ఉన్న రక్త కణాలలో 'హిమోగ్లోబిన్' అనే పదార్ధం తగ్గినపుడు కలిగే వ్యాధిని 'అనీమియ' అంటారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వ సాధారణంగా డయోగ్నొస్ చేసే వ్యాధుల్లో అనీమియ ముఖ్యమైనది.




**డా॥ ఎం. దొరసానమ్మ**
**అసోసియేట్ ప్రొఫెసర్,**
**జనరల్ మెడిసిన్ విభాగం**
**నారాయణ హాస్పిటల్**


**ప్ర : అనీమియ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి ?**

జ : ఈ వ్యాధి ఉన్న వ్యక్తుల్లో త్వరగా అలసిపోవడం, ఏ పని చేసినా నీరసంగా ఉండడం, అలవాటుగా చేసే పనులకు కూడా ఆయాసం రావడం, మొదట కనిపించే లక్షణాలు. వ్యాధి తీవ్రత పెరిగే కొలది కాళ్లవాపు రావడం, చిన్న పనులకు కూడా ఆయాసం రావడం, చేసే పనులకు శక్తి చాలకపోవడం, శరీరం మొత్తం నీరు చేరి వాపు ఎక్కువగా ఉండడం జరుగుతుంది.

**ప్ర : రక్తహీనతకు కారణాలు ఏమిటి ?**

జ : ప్రపంచ వ్యాప్తంగా 30% ప్రజలు అనీమియ తో బాధపడుతున్నారు. మన భారతదేశంలో 58% ప్రజలు అనీమిక్‌గా ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. పురుషులతో పోలిస్తే స్త్రీలలో ఈ వ్యాధి అధికంగా ఉంటుంది. స్త్రీలలో ఈ వ్యాధికి గల ముఖ్యకారణాలుగా నెలనెలా వచ్చే రుతుస్రావం (పీరియడ్స్) లో రక్తం అధికంగా పోవడం, రుతుస్రావం ఎక్కువ రోజులు ఉండడం, రక్తం గడ్డలు గడ్డలుగా పడడం, రక్తహీనతకు దారితీస్తుంది. గర్భవతిగా ఉన్నపుడు, బిడ్డకు పాలిచ్చే నెలల్లో సరియైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా ఈ అనీమియ రావచ్చు. పురుషులలో గానీ, స్త్రీలలో గానీ మొలలు (పైల్స్) వ్యాధి ఉన్నవారిలో కొంచెం కొంచెం రక్తస్రావం ఎక్కువ రోజులు వచ్చి అనీమియకు దారితీయవచ్చు. కడుపులో నులుపురుగులు, హూక్‌వార్మ్ ఇన్‌ఫెస్టేషన్, దీర్ఘకాలిక అమీబియాసిస్ వల్ల చిన్నపిల్లల్లోనే కాకుండా పెద్దవారిలో కూడా రక్తహీనత కనిపిస్తుంది. ఇవి కాకుండా ఏ విధమైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నా అనీమియ రావచ్చు.






**రక్తహీనతకు నివారణలు :** సమతుల్యమైన ఆహారం, ఖర్జూరం, బెల్లంతో చేసిన వేరుశనగముద్దలు, ఆకుకూరలు, మాంసకృత్తులు తగిన మోతాదులో క్రమం తప్పకుండా తీసుకోవాలి. ముఖ్యంగా స్త్రీలు గర్భవతులుగా ఉన్నపుడు, బిడ్డకు పాలిచ్చే రోజుల్లో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. మంచి ఆహారం తీసుకుంటున్నప్పటికీ రక్తహీనత లక్షణాలు కనబడితే డాక్టరు గారిని సంప్రదించడం శ్రేయస్కరం. మొలలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తులు, రక్తస్రావం అధికంగా ఉన్న స్త్రీలు తప్పనిసరిగా డాక్టరుగారిని సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి.

## మా కృషికి నిదర్శనం

OFFICE OF REGISTRAR OF NEWSPAPERS FOR INDIA

*పట్టుదలగా కృషిచేస్తే - సాధించని కార్యం లేదు అంటారు. "వైద్య నారాయణం" కు దక్కిన గుర్తింపు కూడా అదే కోవలోనికి వస్తుంది.*

మారిన, మారుతున్న వైద్య విధానాలకు అనుగుణంగా గడచిన 8 వసంతాల నుండి ఆచరించదగిన సూచనలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించే కథనాలను పాఠక దేవుళ్లకు అందిస్తున్న వైద్యనారాయణం సమాచార మాసపత్రికకు సముచిత స్థానం.

ప్రతిష్ఠాత్మక office of Registrar of Newspapers for India, New Delhi నుండి టైటిల్ రిజిష్ట్రేషన్ (Title Ref. No. 1368574) కొరకు మా పత్రికకు అవకాశం లభించింది.

అసోసియేట్ ఎడిటర్

## వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ వి. సీతాలక్ష్మి |
| స్వస్థలం | : | నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి (1979) |
| ఎం.డి. | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి (1997) |
| అవార్డులు | : | 2009 ఆగష్టు 15న ఎమ్.సి.హెచ్ వైద్య సేవలకు గాను మంత్రిగారి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంశాపత్రం (నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో)<br>2010 ఆగష్టు 15న ఉత్తమ మెడికల్ సూపరింటెండెంట్‌గా ఆరోగ్యశాఖా మంత్రి చే ప్రశంశాపత్రం (హైదరాబాద్‌లో)<br>2011లో ఉత్తమ వైద్యురాలుగా నెల్లూరు జిల్లా కలెక్టరు గారిచే ప్రశంశాపత్రం (నెల్లూరు టౌన్‌హాల్ లో)<br>2010లో ఉత్తమ వైద్యసేవలకు గాను రాష్ట్ర హెల్త్ సెక్రెటరీ ద్వారా ఎక్సలెన్సీ అవార్డు బహుకరణ. |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా మొత్తం 24 సంవత్సరములు |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని అబ్‌స్టిక్స్ & గైనకాలజి విభాగంలో ప్రొఫెసర్. |
| ప్రత్యేకతలు | : | Management of Menopaj and Infertility |
| ప్రచురణ | : | పలు జాతీయ, అంతర్జాతీయ వైద్య పత్రికల్లో 08కి పైగా ప్రచురణలు |
| సభ్యత్వం | : | IMA, FOGSI, ISKCON జీవితకాల సభ్యులు |
| హాబీలు | : | గార్డెనింగ్, రీడింగ్ బుక్స్, లిజనింగ్ మ్యూజిక్. |
| నినాదం | : | "ధర్మోరక్షతి రక్షిత:" |


NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాళెం, నెల్లూరు.

Ph : 0861- 2317963, 64, 2324111

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం



పడకలు : 1,668　ప్రత్యేక విభాగాలు : 25

ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200　ఆపరేషన్ థియేటర్లు : 25

బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు